క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా బంద్

భైంసాటౌన్: పట్టణంలోని సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల నేపథ్యంలో గురువారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. నిర్మల్ రోడ్డు, ఓవైసీనగర్, రాజీవ్‌నగర్, మోమినామ్ గల్లీ, ఏక్‌మినార్ ఏరియా, మదీనాకాలనీ ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని.. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ఎస్సైగా సాయికిరణ్




నర్సాపూర్(జి): మండల ఎస్సైగా సాయికిరణ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ముధోల్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా పని చేసి బదిలీపై నర్సాపూర్(జి) వచ్చారు. ఇక్కడ ఎస్సైగా పని చేసిన హన్మాండ్లు నిర్మల్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని నూతన ఎస్సై కోరారు.

ఎస్సైకి సన్మానం

నర్సాపూర్(జి) మండలానికి వచ్చిన నూతన ఎస్సై సాయికిరణ్‌ను బీఆర్‌ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. బీఆర్‌ఎస్ యూత్ మండల అధ్యక్షుడు జాదవ్ శ్రీనివాస్, అంబర్‌సింగ్, జాదవ్ సురేశ్, కిశోర్ ఉన్నారు.

ఒకే ఈతలో నాలుగు పిల్లలు



నాలుగు పిల్లలతో మేక

కుంటాల: మండలకేంద్రంలో వాంకార్ మోహన్‌కు చెందిన మేక మంగళవారం రాత్రి నాలుగు పిల్లలకు జన్మనిచ్చింది. మూడో ఈతలో నాలుగు పిల్లలకు జన్మనిచ్చినట్లు రైతు పేర్కొన్నాడు. ఈ విషయం తెలిసి మేకపిల్లలను చూసేందుకు గ్రామస్తులు తరలివచ్చారు.

బీఎల్‌పీ మండల కార్యవర్గం

లక్ష్మణచాంద: బహుజన లెఫ్ట్ పార్టీ(బీఎల్‌పీ) మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. బుధవారం మండలంలోని వడ్యాల్ గ్రామంలో మండలాధ్యక్షుడిగా తోట రమేశ్, ఉపాధ్యక్షుడిగా నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా భూమేశ్, వడ్యాల్ గ్రామ అధ్యక్షుడిగా ముత్తన్న, కార్యవర్గ సభ్యులుగా శివ, ఎల్లవ్వ, ముత్తవ్వ, సుమలత తదితరులను ఎన్నుకున్నారు. ఈనెల14, 15న నిజామాబాద్‌లో తలపెట్టిన రాష్ట్ర మహా సదుస్సులకు తరలిరావాలని కోరారు. జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పనులు వేగవంతం చేయాలి



పరిశీలిస్తున్న ఎంపీడీవో అబ్దుల్ సమద్

తానూరు: నర్సరీ పనులు వేగవంతం చేయాలని ఎంపీడీవో అబ్దుల్ సమద్ సూచించారు. బుధవారం మండలంలోని కోలూరు గ్రామ పంచాయతీలో నర్సరీ పనులను పరిశీలించారు. అన్నిరకాల మొక్కలు పెంచాలని సిబ్బందికి సూచించారు. వారి వెంట ఎంపీవో నసీరుద్దీన్, పంచాయతీ కార్యదర్శి తిరుపతిరెడ్డి, ఎఫ్‌ఏ పోతన్న తదితరులు ఉన్నారు.

అంబులెన్స్ సేవలు ప్రారంభం

సోన్:మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కేటాయించిన 108 అంబులెన్స్‌ను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నక్కల మధుకర్‌రెడ్డి, ట్రస్మా అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలానికి అంబులెన్స్ సౌకర్యం వచ్చేలా కృషి చేసిన శ్రీహరిరావుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వైద్యురాలు వైష్ణవి, కాంగ్రెస్ నాయకులు మొయినుద్దీన్, రాజ నర్సింహారెడ్డి , బండి లింగన్న, రాజేశ్వర్ అజహర్, సాయి, ప్రేమ్, ఈ.లింగన్న, దాస్, కాంగ్రెస్ నాయకులు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'ఏలేటి' కూతురు వివాహానికి హాజరైన బొజ్జు



వేడుకలో మంత్రి పక్కన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

ఖానాపూర్: హైదరాబాద్‌లో బుధవారం జరిగిన బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి కూతురు వివాహానికి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు హాజరయ్యారు. ఈసందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

చెత్తంతా అక్కడే..




ఈద్గాం చౌరస్తాలో..

జిల్లాకేంద్రంలోని ప్రధాన చౌరస్తాల్లో ఉన్న ట్రాఫిక్ క్యాబిన్లలో పోలీసులు కనిపించరు..కానీ యాచకులు ఆశ్రయం పొందుతున్నారు. ఆహార పొట్లాల వ్యర్థాలు, చెత్తాచెదారం చిందర వందరగా పడేసి క్యాబిన్లను నింపేశారు. శివాజీచౌక్, బస్టాండ్, శాంతినగర్ చౌరస్తా, ఈద్గాం చౌరస్తాలో ట్రాఫిక్ నియంత్రణకు ఏర్పాటు చేసిన క్యాబిన్ల దృశ్యాలివీ.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్



శివాజీచౌక్ చౌరస్తాలో మూటలతో ట్రాఫిక్ క్యాబిన్



శాంతినగర్ చౌరస్తాలో..

జీవన్‌రావ్ వర్ధంతి

లోకేశ్వరం: మండలకేంద్రంలోని పాతబస్టాండ్ ప్రాంతంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ దివంగత జీవన్‌రావు పదో వర్ధంతి బుధవారం నిర్వహించారు. ఆయన అభిమానులు ముందుగా జీవన్‌రావు విగ్రహానికి నివాళులర్పించారు. జీవన్‌రావు సోదరుడు నాగారావు, సాయన్న, కృష్ణ, గజ్జారాం, గంగారాం, నర్సింగ్‌రావు తదితరులు ఉన్నారు.

మస్కాపూర్ విద్యార్థుల ప్రతిభ

ఖానాపూర్: తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో బుధవారం జిల్లాకేంద్రంలోని దీక్ష జూనియర్ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి గణిత ప్రతిభ పాటవ పోటీల్లో మండలంలోని మస్కాపూర్ జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఇంగ్లిష్ మీడియం విభాగంలో రోహిత్ (పదోతరగతి) ప్రథమస్థానంలో, హర్షవర్ధన్ (పదోతరగతి) ద్వితీయస్థానంలో నిలిచినట్లు హెచ్‌ఎం నరేందర్, గణిత ఉపాధ్యాయులు జాడి శ్రీనివాస్, ఫరాజ్ తెలిపారు.

ముగిసిన మండలస్థాయి పోటీలు

నిర్మల్‌టౌన్: ఆటలు ఆడితే దేహదారుఢ్యంతోపాటు మానసిక ఆరోగ్యం పెరుగుతుందని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. జిల్లాకేంద్రంలోని ఎన్టీఆర్ మినీస్టేడియంలో రెండోరోజు ఉత్సాహంగా పోటీలు కొనసాగాయి. బుధవారం అదనపు కలెక్టర్ హాజరై ఆటలపోటీలను తిలకించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖామర్ అహ్మద్, జిల్లా క్రీడల అధికారి శ్రీకాంత్‌రెడ్డి, ఎస్జీఎఫ్ సెక్రెటరీ రవీందర్‌గౌడ్, పేట జిల్లా అధ్యక్షుడు రమేశ్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో నిర్వహించిన మండల స్థాయి సీఎం కప్ పోటీలు బుధవారం ముగిశాయి. విజేతలకు ఎంపీడీవో పుష్పలత బహుమతులు అందజేశారు. పలువురు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు పీడీ దేవేందర్ తెలిపారు.

లోకేశ్వరం: మండలంలోని గడ్‌చాందలో ఏర్పాటు చేసిన సీఎం కప్ పోటీలు ముగిశాయి. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కబడ్డీ విభాగంలో లోకేశ్వరం ప్రథమ, రాజూర ద్వితీయ, బాలికల విభాగంలో మన్మద్ ప్రథమ, లోకేశ్వరం ద్వితీయస్థానంలో నిలిచాయి. ఖోఖోలో గడ్‌చాంద ప్రథమ, మన్మద్ ద్వితీయ స్థానంలో, బాలికల విభాగంలో మన్మద్ ప్రథమ, పంచగుడి ద్వితీయ స్థానంలో వాలీబాల్ పోటీల్లో గడ్‌చాంద ప్రథమస్థానంలో, మన్మద్ ద్వితీయస్థానంలో, బాలుర విభాగంలో లోకేశ్వరం ప్రథమ, గడ్‌చాంద పాఠశాలల విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. తహసీల్దార్ మోతీరాం, ఎంపీడీవో వెంకటరమణ, డీటీ రవీందర్, ప్రధానోపాధ్యాయులు రవీందర్, పీఈటీలు వినోద్‌రెడ్డి తదితరులున్నారు.

ఖానాపూర్: మానసికోల్లాసానికి క్రీడలు దోహదపడుతాయని మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం అన్నారు. ఖానాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పట్టణ పరిధిలోని పాఠశాలల విద్యార్థులతో నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. పలువురు విద్యార్థులు జిల్లాస్థాయికి ఎంపికైనట్లు అధికారులు ప్రకటించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శివరాజ్, కమిషనర్ మనోహర్, ప్రిన్సిపాల్ హమీద్, హెచ్‌ఎం రాజలింగం, స్పోర్ట్స్ ఇన్‌చార్జి రఘువీర్, పీడీలు రామారావు, సరిత, ఇమ్రాన్, తదితరులున్నారు.

ముధోల్: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని తహసీల్దార్ శ్రీకాంత్ అన్నారు. మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో సీఎంకప్ పోటీలు బుధవారం ముగిశాయి. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఎంపీడీవో శివకుమార్, ఎంఈవో రమణారెడ్డి, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రత్నాకర్, పీడీ శ్రీనివాస్ తదితరులున్నారు.

భైంసారూరల్: క్రీడల్లో రాణిస్తే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో పోటీలు ప్రారంభించారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎంపీవో మోజంహుస్సేన్, భైంసా ఏఎంసీ చైర్మన్ ఆనంద్‌రావు పటేల్, ఎంఈఓ సుభాశ్, పీఈటీలు, కౌన్సిలర్ గౌతం పింగ్లే పాల్గొన్నారు.



పోటీలు తిలకిస్తున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



ఖానాపూర్‌లో క్రీడాకారులతో చైర్మన్ సత్యం



నర్సాపూర్(జి): బహుమతి అందిస్తున్న పుష్పలత



లోకేశ్వరం : కబడ్డీలో గెలుపొందిన విద్యార్థులు

వైద్యసిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

కడెం: విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేశ్ డిమాండ్ చేశారు. ఈవిషయమై బుధవారం తహసీల్దార్ సుజాతకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి రెగ్యులర్ డాక్టర్ సక్రమంగా విధులకు రాకపోవడంతో పేదలకు వైద్యం అందని ద్రాక్షగా మారిందన్నారు. ఆసుపత్రిలో అన్ని మందులు ఉండటం లేదని.. కలెక్టర్, జిల్లా వైద్యాధికారి విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి దుర్గం లింగన్న, ఏఐకేఎంఎస్ నాయకులు ఆకుల సత్తన్న, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

'గెలుపే లక్ష్యంగా పనిచేయాలి'

నిర్మల్‌చైన్‌గేట్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అంజు కుమార్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో పార్టీ సంస్థల ఎన్నికల క్రియాశీల సభ్యత్వాలను పరిశీలించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా కార్యకర్తలు పని చేయాలన్నారు. అత్యధిక స్థానాలు గెలుపొంది రాష్ట్రస్థాయిలో జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో సంస్థాగత ఎన్నికల కోఆర్డినేటర్ సామ రాజేశ్వర్‌రెడ్డి, క్రియాశీల సభ్యత్వ కోఆర్డినేటర్ రాచకొండ సాగర్, ప్రాథమిక సభ్యత్వ నమోదు జిల్లా కోఆర్డినేటర్ కమల్ నయన్, పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య పాల్గొన్నారు.



సభ్యత్వం పరిశీలిస్తున్న అంజుకుమార్ రెడ్డి

'మోహన్‌బాబుపై చర్యలు తీసుకోవాలి'

నిర్మల్‌టౌన్: ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్‌పై దాడి చేసిన సినీనటుడు మోహన్‌బాబుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్మల్ పాత్రికేయులు డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడికి నిరసనగా బుధవారం నిర్మల్ పాత్రికేయులు, అయ్యప్ప స్వాములు జిల్లాకేంద్రంలోని ప్రెస్‌క్లబ్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అయ్యప్ప స్వాములకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీఓ రత్నకల్యాణికి వినతిపత్రం అందజేశారు. పాత్రికేయులు రాంమహేశ్, బాస లక్ష్మీనారాయణ, అప్పాల శ్రీనివాస్, జల్దమనోజ్, అల్లం అశోక్, సాయన్న, వెంకన్నగారి భూమయ్య, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్: న్యూస్ కవరేజికి వెళ్లిన జర్నలిస్టులపై సినీనటుడు మోహన్‌బాబు దాడి చేయడం హేయమైన చర్య అని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఖానాపూర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పడాల లక్ష్మీనారాయణ, గౌరవ అధ్యక్షులు రాచమల్ల రాజశేఖర్ అన్నారు. పట్టణంలో బైక్‌ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ శివరాజ్‌కు వినతిపత్రం అందజేశారు. దేవేందర్, నాగరాజు, వేణుగోపాల్, శంకర్, గంగాధర్, ప్రణీందర్, సుధాకర్, హరికృష్ణ, జునెదర్, గోపాల్ తదితరులున్నారు.

భైంసాటౌన్: దీక్షలో ఉన్న జర్నలిస్ట్‌పై నటుడు మోహన్‌బాబు దాడి చేయడాన్ని నిరసిస్తూ పట్టణంలో అయ్యప్ప స్వామి మాలధారులు బుధవారం నిరసన తెలిపారు. ఈ మేరకు స్థానిక అన్నపూర్ణ క్షేత్ర ఆవరణలో చేతికి రుమాళ్లు కట్టుకుని తమ నిరసన వ్యక్తం చేశారు.



నిర్మల్‌లో ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న పాత్రికేయులు, స్వాములు

లబ్ధిదారుల గుర్తింపునకు ఇందిరమ్మ ఇళ్ల సర్వే

కుంటాల: లబ్ధిదారుల గుర్తింపునకు మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం ఇంటింటా ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను అధికారులు చేపట్టారు. లబ్ధిదారుడి ఫొటో, భూమి పత్రాల వివరాలను సేకరిస్తున్నారు. సదరు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నారు. ఎంపీడీవో లింబాద్రి, ఎంపీవో ఎంఏ రహీంఖాన్ సర్వే తీరు పరిశీలించారు.

సోన్‌లో..

సోన్: మండలవ్యాప్తంగా ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇంటి స్థలాలను బుధవారం ఎంపీడీవో సురేశ్ పరిశీలించారు. ఈసందర్భంగా లబ్ధిదారుల ప్లాటు, ప్రస్తుతం ఉంటున్న ఇల్లు పరిశీలించి అర్హుల జాబితాను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ ఖలీల్‌హైమద్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.



సోన్ : వివరాలు తెలుసుకుంటున్న ఎంపీడీవో సురేశ్



కుంటాలలో సర్వే పరిశీలిస్తున్న అధికారులు

నేటి నుంచి ప్రతిష్ఠాపన ఉత్సవాలు

- ముస్తాబైన బావాపూర్(ఆర్)తండా ఆలయం
- మూడు రోజుల పాటు వేడుకలు

ఖానాపూర్: మండలంలోని బావాపూర్(ఆర్)తండా (దాసునాయక్‌తండా)లోని శ్రీజగదాంబదేవి సహిత సంత్‌సేవాలాల్ మహారాజ్ ఆలయం విగ్రహ ప్రతిష్ఠాపనకు ముస్తాబైంది. ఈనెల 12 నుంచి 14 వరకు నిర్వహించే ఉత్సవాల్లో భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. 12న విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, అంకురారోపణం, జలాధివాసం, నిత్య హోమం, 13న ధాన్యాదివాసం, క్షీరాధివాసం, పంచశయ్యాధివాసము, నిత్యహోమం, 14న జగదాంబదేవి సహిత సంత్‌సేవాలాల్ మహరాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన, పూర్ణాహుతితోపాటు మహాఅన్నదానం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.



ముస్తాబైన ఆలయం

నేడు మైక్రో ఫైలేరియా నైట్ బ్లడ్ సర్వే

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లాలో ఫైలేరియా వ్యాధిగ్రస్తులను గుర్తించడానికి 18 గ్రామాల్లో గురువారం రాత్రి మైక్రో ఫైలేరియా నైట్ బ్లడ్ సర్వే నిర్వహించనున్నట్లు డీఎంహెచ్‌వో రాజేందర్ ఓ ప్రకటనలో తెలిపారు. హైరిస్క్ గ్రామాలైన గాజుల్‌పేట్, మంజులాపూర్, వడ్యాల్, పొన్కల్, కోర్టికల్, బాదన్‌కుర్తి, కుంటాల, దిలావర్‌పూర్, లోకేశ్వరం, తిమ్మాపూర్, లింగాపూర్, దస్తురాబాద్, కామోల్, ఎడ్‌బిడ్, రాహుల్‌నగర్, కుబీర్, చించోలి, బోసి తదితర గ్రామాల్లో సర్వే నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల ప్రజలు ఆరోగ్యశాఖ సిబ్బందికి సహకరించాలని కోరారు. వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టి వైకల్యం రాకుండా కాపాడవచ్చని వివరించారు.

సర్వే పరిశీలన

ఖానాపూర్: ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను గుర్తించేందుకు బుధవారం మండలంలోని దిలావార్‌పూర్ గ్రామంలో సర్వే నిర్వహించారు. ఎంపీడీవో సునీత పర్యటించి లబ్ధిదారుల జాబితాను పరిశీలించారు. కార్యదర్శి దివ్య, పోశెట్టి తదితరులున్నారు.

అటెన్షన్ ప్లీజ్.. కంపు కొడుతున్న డ్రెయినేజీ..



నర్సాపూర్(జి): మండలకేంద్రంలోని ఐదో వార్డులో డ్రెయినేజీ చెత్తాచెదారంతో నిండి దుర్వాసన వస్తుంది. నిల్వనీరు దోమలకు నిలయంగా మారి స్థానికులు అనారోగ్యం బారిన పడుతున్నారు. మరోవైపు రాకపోకలు సాగించేవారు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు డ్రెయినేజీలో చెత్తాచెదారం తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి: రాథోడ్ కైలాశ్, పంచాయతీ కార్యదర్శి, ఫోన్: 94914 66126

మొరాయిస్తున్న సెంట్రల్ లైటింగ్

నర్సాపూర్(జి): మండలకేంద్రంలోని 61వ జాతీయ రహదారిపై పోలీస్‌స్టేషన్ నుంచి పెట్రోల్‌బంకు వరకు పంచాయతీ నిధులు సుమారు రూ.53 లక్షలతో ఎల్‌ఈడీ బల్బులతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు. కొన్ని రోజులుగా విద్యుత్ దీపాలు అక్కడక్కడా పనిచేయడం లేదు. దీంతో అంధకారం ఏర్పడి రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అధికారులు స్పందించి వెలగని విద్యుత్ దీపాలకు మరమ్మతులు చేయించి.. వినియోగంలోకి తేవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



పనిచేయని విద్యుత్ దీపాలు

భగవద్గీత చదివి అర్థం చేసుకోవాలి



భైంసాటౌన్: వేడుకలో చిన్నారులు, టీచర్లు



నిర్మల్‌లో పూజలు చేస్తున్న ఉపాధ్యాయులు

భైంసాటౌన్: భగవద్గీతలోని శ్లోకాలు చదివి అర్థం చేసుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. పట్టణంలోని గుజిరిగల్లి శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో బుధవారం గీతాజయంతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థుల శ్రీకృష్ణ, అర్జున వేషధారణలో సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో వ్యాపారవేత్త వెంకట్‌రావు, ప్రధానోపాధ్యాయులు గంగాధర్, ఆచార్యులు పాల్గొన్నారు.

సోన్: మండలకేంద్రంలోని అభ్యాస గురుకులంలో గీతా జయంతి నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయుడు ప్రదీప్‌కుమార్ తెలిపారు. చీకటిలో ఉన్న వారికి వెలుగును చూపే గ్రంథం భగవద్గీత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

కుంటాల:మండలంలోని కల్లూరు వాసవి కళాశాలలో గీతా జయంతి నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ జానకీరాం తన తండ్రి సిందె నారాయణరావు పటేల్ జ్ఞాపకార్థం విద్యార్థులకు భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేశారు. శ్రీకృష్ణార్జున వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు సాయిలు, గట్టుపల్లి శ్రీనివాస్, డైరెక్టర్ కడార్ల హరిప్రసాద్ పాల్గొన్నారు.

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని విజయ హైస్కూల్‌లో బుధవారం గీతాజయంతి నిర్వహించారు. భరతమాత, సరస్వతీదేవి, కృష్ణుడి చిత్రపటాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా 120 మంది విద్యార్థులు భగవద్గీతలోని 100 శ్లోకాలను సామూహికంగా పారాయణం చేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మంచిరాల నాగభూషణం, ప్రిన్సిపాల్ సామ మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.